సెమీస్ చేరిన మహబూబ్ నగర్, నల్లగొండ జట్లు

సెమీస్ చేరిన నల్లగొండ జట్టుతో నిర్వాహకులు

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 30 : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్‌లో జరుగుతున్న అండర్-19 క్రికెట్ అంతర్ జిల్లాల పోటీల్లో వరంగల్ జట్టుపై 5 వికెట్ల తేడాతో గెలిచి నల్లగొండ జట్టు సెమీఫైనల్‌లోకి అడుగుపెట్టిందని కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. కోమటిపల్లి క్రీడా మైదానంలో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న వరంగల్ జట్టు 16.5 ఓవర్లలో 52 పరుగులకు కుప్పకూలింది. నల్లగొండ 19 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 53 పరుగులు చేసి విజయం సాధించిందన్నారు. మొగిలిచర్ల క్రికెట్ మైదానంలో జరిగిన మరో లీగ్ పోటీలో మహబూబ్‌నగర్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 217 పరుగులు చేసింది. మెదక్ జట్టు 32.1 ఓవర్లలో 127 పరుగులు చేసి ఆలౌట్ అయిందని తెలిపారు.

'ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్‌లోకి పశువులను తోలొద్దు'

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 30 : సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజీ క్రీడా మైదానంలోకి బర్రెలు, ఇతర పశువులను తోలొద్దని ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రౌండ్‌లో గడ్డిమందు స్ప్రే చేశామని, క్రీడాకారులూ వారం పాటు మైదానంలో ఆడొద్దని కోరారు.

కేయూ దూరవిద్య ప్రవేశాల గడువు పొడిగింపు

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 30 : కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిదద్యా కేంద్రం అందిస్తున్న డిగ్రీ, పీజీ, డిప్లొమా, సర్టిఫికెట్, ఓరియంటేషన్ కోర్సుల్లో ప్రవేశాలకు ఈ నెల 15 వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని డైరెక్టర్ వల్లూరి రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 33 కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నామన్నారు. అభ్యర్థులు సర్టిఫికెట్లు, ఫొటో జత చేసి కోర్సు ఆన్‌లైన్‌లో లేదా దూర విద్యాకేంద్రం ఎస్‌బీఐ ఎక్స్‌టెన్షన్ కౌంటర్‌లో చలానా తీసి చెల్లించొచ్చన్నారు. మరిన్ని వివరాలకు 0870-2461480, 2461490 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

ప్రభుత్వం హెల్త్ క్యాంపులను నిర్వహించాలి

కాజీపేట, సెప్టెంబర్ 30 : మండలంలో రెండు నెలలుగా అనేక మంది ప్రజలు విషరోగాల బారిన పడ్డారని, ప్రభుత్వం వెంటనే హెల్త్ క్యాంపులను నిర్వహించాలని సీపీఎం మండల ఇన్‌చార్జి కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య డిమాండ్ చేశారు. కాజీపేటలోని పార్టీ కార్యాలయంలో సోమవారం జంపాల రమేశ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఇందిర, అనిత, రాజేశ్ పాల్గొన్నారు.

కల్తీ చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి

డాక్టర్ పల్లెపాడు దామోదర్

మాట్లాడుతున్న పల్లెపాడు దామోదర్

నయీంనగర్, సెప్టెంబర్ 30 : ఆహార పదార్థాల్లో కల్తీని నివారించడానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా కన్జ్యూమర్ వెల్ఫేర్ కౌన్సిల్, జాతీయ కార్యనిర్వహణాధ్యక్షుడు, సీసీఐ జాతీయ సీనియర్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. హనుమకొండలోని రాంనగర్‌లో వినియోగదారుల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. ఆహార పదార్థాలను కల్తీ చేయడం రోజురోజుకూ పెరిగిపోతున్నదని, ప్రభుత్వ అనుమతులు లేని వస్తువులు అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. దీంతో వినియోగదారులకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయన్నారు.

పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

కమలాపూర్, సెప్టెంబర్ 30 : పీఏసీఎస్ 64వ వార్షిక, 83వ సర్వసభ్య సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా సింగిల్ విండో వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ వానకాలం వరికోతలు ప్రారంభమయ్యే అవకాశం ఉండడంతో వెంటనే గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. రైతుల సౌకర్యం కోసం ఫర్టిలైజర్ షాపులు ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశంలో డైరెక్టర్లు సత్యనారాయణరావు, రమేశ్‌బాబు, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, కుమారస్వామి, సురేందర్, ఎడ్వర్డ్, యాదగిరి, సీఈవో చోటేమియా పాల్గొన్నారు.

Canara Bank
కెనరా బ్యాంక్ నయీంనగర్ శాఖ,
కెయుక్రాస్‌రోడ్, కెయుస్టేర్ శాస్త్రి బిజినెస్ పార్క్, నయీంనగర్, హనుమకొండ. సెల్: 8790654928

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ దిగువ పేర్కొన్న వ్యక్తులు శాఖయందు బంగారు ఆభరణములు తాకట్టు పెట్టి ఋణము తీసుకొనియున్నారు. గడువు తేదీలోగా బకాయి చెల్లించనందున ఎన్ని నోటీసులు పంపిననూ ఋణము చెల్లించని కారణంగా ది. 04-10-2024 శుక్రవారం సాయంత్రం 4.00 గం.లకు ఆ శాఖ ఆవరణ యందు బహిరంగ వేలం వేసి వారి పేరున ఉన్న బకాయిలను జమ కట్టుకోబడును. షరతులు 1) వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 10,000/- లు ధరావత్తు చెల్లించి వేలము తేదీన సా॥ 3.00 లోపు నమోదు చేయించుకోవలెను. 2) ఏ కారణము చూపకనే వేలం తిరస్కరించుటకు గానీ, వేలం ఆపివేయుటకు గానీ వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారాలు కలవు. 3) మిగిలిన వివరాలకు బ్యాంకు వేళల యందు సంప్రదించగలరు.

క్ర.సం.	ఖాతాదారుని పేరు వివరాలు	అకౌంట్ నెం.	బంగారం బరువు గ్రా.లలో
1	పాసుల శ్రీనివాస్, ఇ.నెం. 10-456-5, 2వ అంతస్తు, ప్రేమ్‌నగర్‌కాలనీ, మల్కాజిగిరి, సికింద్రాబాద్.	6623836003433	40.2

సం/- బ్రాంచి మేనేజర్, నయీంనగర్ శాఖ

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

CHANGE OF NAME
I, BURU LAXMI (New Name), Previously called NARAGONI SWARNALATHA (Old Name), and R/o H.No. 55-3-192/1/E, Sai Nagar Colony, Bheemaram Vill, Hasanparthy Mdl, Hanumakonda Dist - 506015, T.S., India and solemnly declare

CHANGE OF NAME
★I, AMENA PARVEEN W/o INKESHAF AHMED, R/o. H.No. 4-8-18, Opp. Police Station, Hanamkonda, Warangal - 506001, Telangana. Have changed my name to AMEENA PARVEEN and solemnly declare.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతి
- కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో 158 దరఖాస్తుల స్వీకరణ

వినతులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి

హనుమకొండ, సెప్టెంబర్ 30 : తమ సమస్యలు పరిష్కరించాలని జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు మొరపెట్టుకున్నారు. సోమవారం హనుమకొండ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ప్రజల నుంచి జిల్లా అదనపు కలెక్టర్ ఏ వెంకట్‌రెడ్డి వినతులు స్వీకరించారు. కలెక్టరేట్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం వివిధ సమస్యలపై మొత్తం 158 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో ఎక్కువగా తహసీల్దార్ కార్యాలయాల్లో భూములకు సంబంధించిన సమస్యలే ఉన్నాయి. తహసీల్దార్ కార్యాలయానికు సంబంధించి 62, జీడబ్ల్యూఎంసీకి సంబంధించి 19, వ్యవసాయ శాఖవి 5, డీసీఎస్‌వో, డీపీవోకు సంబంధించి 4 చొప్పున, ఏడీ సర్వేలాండ్ రికార్డ్స్‌కు సంబంధించి 3 ఉండగా మిగిలిన ఇతర శాఖలకు చెందిన విజ్ఞప్తులు ఉన్నాయి. కార్యక్రమంలో డీఆర్వో వైవీ గణేశ్, హనుమకొండ, పరకాల ఆర్‌డీవోలు వెంకటేశ్, డాక్టర్ నారాయణ పాల్గొన్నారు.

ప్రొహిబిటెడ్ లిస్టు నుంచి తీసివేయాలి

మా తాత ముత్తాతల నుంచి సాగు చేసుకుంటున్న సొంత భూమిని రెవెన్యూ అధికారులు ప్రొహిబిటెడ్ లిస్టులో ఎక్కించారు. మేమే కాస్తులో ఉన్నాం. ధరణి అమలులోకి వచ్చినప్పటి నుంచి తిరుగుతున్నప్పటికీ అధికారులు సరిచేయడం లేదు. కొంత భూమి ప్రొహిబిటెడ్ లిస్టులో ఉండగా, కొంత భూమికి డిజిటల్ సిగ్నేచర్ చేయడం లేదు. కొంత భూమిని ఇతరుల పేరున మార్పు చేశారు. ఈ సమస్యలపై కొంత కాలంగా తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలి.

– ఏవీ భుజంగారావు, పెద్దకోడెపాక, శాయంపేట

పింఛన్ ఇప్పించాలి

నాకు దివ్యాంగుల ఫించన్ ఇప్పించాలి. సదరం సర్టిఫికెట్ కూడా ఉంది. గతంలో పింఛన్ వచ్చింది. కొన్ని నెలల నుంచి రావడంలేదు. ఎందుకు రావడం లేదని అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదు. నా సదరం సర్టిఫికెట్‌ను పరిశీలించి ఫించన్‌ను పునరుద్ధరించాలి.

– పల్లెబోయిన మల్లయ్య, కంఠాత్మకూరు, నడికూడ మండలం

కొడుకులు పట్టించుకోవడం లేదు

మాకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉంది. హమాలి పని, కూలీ నాలి చేసి ఆస్తులు సంపాదించి నాకున్న ముగ్గురు కొడుకులకు ఒక్కొక్కరికి మూడు ఎకరాల చొప్పున ఇవ్వడంతో పాటు పరకాలలో మూడు గుంటల భూమిలో ఇల్లు కట్టించి ఇచ్చా. ఇప్పుడు వృద్ధులమైన మమ్ములను కొడుకులు పట్టించుకోవడం లేదు. గ్రామంలో రేకుల షెడ్డులో జీవిస్తున్నాం. మా ఆరోగ్యాలు సరిగా ఉండడం లేదు. కొడుకులపై పరకాలలో పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. కలెక్టర్ అమ్మ పట్టించుకుని మేము సంపాదించిన ఆస్తులు మాకు ఇప్పించాలి.

– చెక్క చంద్రయ్య సారమ్మ దంపతులు, పెద్ద కొడెపాక, శాయంపేట మండలం

పెళ్లి కావడం లేదని యువకుడి ఆత్మహత్య

హసన్‌పర్తి, సెప్టెంబర్ 30 : పెళ్లి కావడం లేదని మనస్తాపానికి గురై యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. సీఐ చేరాలు కథనం ప్రకారం.. ఎర్రగట్టుపల్లెకు చెందిన కీసర పవన్ అరవింద్(26) హసన్‌పర్తిలో తన బావ పెద్దమ్మ శ్రీనివాస్ ఇంట్లో ఉంటూ ఓ ప్రైవేటు బస్సు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కాగా, తనకు వివాహం కావడం లేదని బాధపడుతుండేవాడు. ఈ నెల 12న రాత్రి 11 గంటల సమయంలో పురుగుల మందు తాగి ఇంటికి వచ్చాడు. గమనించిన అతడి బావ ఎంజీఎం దవాఖానకు తీసుకెళ్లాడు. చికిత్స పొందుతూ సోమవారం ఉదయం అరవింద్ మృతి చెందాడు. శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

దాడి చేసిన వారిపై కేసు నమోదు

హసన్‌పర్తి, సెప్టెంబర్ 30 : దాడి చేసిన ముగ్గురిపై కేసు నమోదైంది. సీఐ చేరాలు కథనం ప్రకారం.. మండలంలోని అనంతసాగర్‌కు చెందిన చింతల సురేశ్(35) ఇంటి పక్కన ఉన్న చింతల సారయ్య, అతడి కుమారులు కుమార్, సుమన్ ట్రాక్టర్ డోజర్‌తో తమ ఇంటి ముందు ఉన్న చెట్లతో పాటు సురేశ్‌కు చెందిన చెట్లనూ తొలగిస్తుండగా ఎందుకు కూలుస్తున్నారని ప్రశ్నించాడు. దీంతో ఆ ముగ్గురు నానాబూతులు తిట్టడంతో పాటు సురేశ్‌పై సుమన్ దాడి చేయడంతో తలకు గాయాలయ్యాయి. వెంటనే ఎంజీఎం దవాఖానకు వెళ్లి చికిత్స పొందాడు. బాధితుడు సురేశ్ సోమవారం హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

వృత్తివిద్య జూనియర్ కాలేజీల్లో ప్రవేశాలకు 15 వరకు గడువు

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 30 : ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కాలేజీల్లో ప్రవేశాలకు గడువును ఈ నెల 15 వరకు గడువు పొడిగిస్తూ డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు హనుమకొండ ప్రభుత్వ వృత్తి విద్య జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీధర్ తెలిపారు. ఈ కాలేజీలో 10 రకాల ఇంజినీరింగ్, పారామెడికల్, కంప్యూటర్ సైన్స్, హోటల్ మేనేజ్‌మెంట్, డెయిరీ సైన్స్, కామర్స్‌కు సంబంధించిన కోర్సులను అందిస్తున్నామని, ఏటా అప్రెంట్రిస్‌షిప్ మేళా ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. పదో తరగతి పాసైన విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.

కాజీపేటలో రైల్వే కార్మికులకు క్రీడా పోటీలు

కాజీపేట, సెప్టెంబర్ 30 : నిత్యం విధుల్లో బీజీగా ఉండే రైల్వే కార్మికులకు క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని రైల్వే సీనియర్ డీఎంఈ ఎన్‌వీ వెంకట్ కుమార్ అన్నారు. కాజీపేట రైల్వే స్టేడియంలో స్వచ్ఛ భారత్‌ను పురస్కరించుకుని రైల్వే డీఎంఈ అనికేత్ ఖడ్గే ఆధ్వర్యంలో సోమవారం సబ్ డివిజన్ పరిధిలోని రైల్వే కార్మికుల ఫ్రెండ్లీ క్రికెట్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కార్మికుల ఆరోగ్యంపై రైల్వేశాఖ ప్రత్యేక దృష్టి పెడుతున్నదన్నారు. కార్మికులు ప్రతి రోజు ఏదో ఒక క్రీడలో శిక్షణ పొందాలన్నారు. మొదటి రోజు డీజిల్ లోకో షెడ్ వర్సెస్ ఆర్పీఎఫ్ మధ్య క్రికెట్ మ్యాచ్ జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో భానుప్రకాశ్, రవీంద్ర కుమార్, కాలువ శ్రీనివాస్ పాల్గొన్నారు.

విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి అశోక్

కిట్స్‌లో ముగిసిన ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్

హసన్‌పర్తి, సెప్టెంబర్ 30 : కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి అశోక్, ప్రొఫెసర్ వెంకయ్య హాజరయ్యారు.క్రీడల్లో గెలుపొందిన క్రీడాకారులకు ట్రోఫీ అందజేశారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రమేశ్‌రెడ్డి, ప్రసాద్, పీఆర్‌వో ప్రభాకరాచారి పాల్గొన్నారు.

జ్వర సర్వేను సద్వినియోగం చేసుకోవాలి

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నయీంనగర్ : వైద్య శిబిరంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నయీంనగర్, సెప్టెంబర్ 30 : ఇంటింటా జ్వర సర్వేను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. 52వ డివిజన్‌లోని రాంనగర్, బంజారా కాలనీలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. పశ్చిమ నియోజకవర్గంలో మొత్తం 8 అర్బన్ పీహెచ్‌సీల్లో 178 వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. అలాగే, వడ్డేపల్లిలోని శ్యామల దుర్గాదాస్ పార్కు అన్యాక్రాంతానికి గురవుతుందని ఎమ్మెల్యే దృష్టికి రాగా, అధికారులతో కలిసి సందర్శించారు. బతుకమ్మ పండుగ నేపథ్యంలో మహిళలకు పార్కు ప్రాంగణంలో లైటింగ్‌తో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పోలీసులు ఈ ప్రాంతంలో పెట్రోలింగ్ చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సుధాకర్, చందర్, రవీందర్, మేరీ, రమేశ్ పాల్గొన్నారు.

'బొజ్జాతారకం యువతకు స్ఫూర్తిదాయకం'

హనుమకొండ చౌరస్తా : బొజ్జాతారకం నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. బొజ్జాతారకం వర్ధంతి మహాసభను ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాయిని పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు బండి మొగిలి, సీనియర్ న్యాయవాది కొండ్రా నర్సింగరావు, కాజీపేట రైల్వే జేఏసీ చైర్మన్ తరాల సందీప్, సోమ రామ్మూర్తి, చుంచు రాజేందర్, సుధమల్ల అశోక్, నక్క భిక్షపతి, కీసరి రజిత, బొజ్జా తారకం సతీమణి భారతమ్మ పాల్గొన్నారు.

కాలనీ అభివృద్ధికి మరిన్ని నిధులు

గ్రేటర్ 51వ డివిజన్ కేఎల్‌ఎన్‌రెడ్డి కాలనీ అభివృద్ధికి భవిష్యత్‌లో మరిన్ని నిధులు కేటాయిస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. కాలనీ అభివృద్ధి సేవా కమిటీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే నాయిని దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను గెలిచిన తరువాత ప్రతి డివిజన్‌కు రూ.50లక్షల చొప్పున నిధులు కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షు డు కొండ నాగరాజు, నాయకులు సబితా సమ్మిరెడ్డి, వేల్పుల అనిల్, కాలనీ గౌరవ అధ్యక్షురాడు కే జయశ్రీ, కాలనీ ప్రెసిడెంట్ వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, కోశాధికారి సత్యనారాయణ, రాజారెడ్డి, కిషన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ తర్వాత ప్రశాంతంగా గడపాలి

సదానందాన్ని సన్మానిస్తున్న డీఎంహెచ్‌వో లలితాదేవి

వరంగల్, సెప్టెంబర్ 30 : వైద్య, ఆరోగ్య శాఖలో సుదీర్ఘంగా సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందుతున్న అడ్మినిస్ట్రేటివ్ అధికారి సదానందం ప్రశాంత జీవనం సాగించాలని డీఎంహెచ్‌వో లలితాదేవి ఆకాంక్షించారు. సోమవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో నిర్వహించిన అభినందన సభకు ఆమె హాజరయ్యారు. అనంతరం కార్యాలయం సిబ్బంది ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్‌వో మదన్ మోహన్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో కృష్ణారావు, డీటీసీవో హిమబిందు, మాస్ మీడియా అధికారి అశోక్‌రెడ్డి, ఎస్‌వో ప్రసన్నకుమార్, ఏవో చంద్రకళ, సూపరింటెండెంట్లు వేణుగోపాల్, బత్తిని సుదర్శన్ గౌడ్, కిషన్‌నాయక్, యాదానాయక్, డీపీవో శ్రీనివాస్, ఫాతిమా పాల్గొన్నారు.

దామెర : మండలంలోని ల్యాదెళ్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి బట్టు అన్నపూర్ణ సోమవారం ఉద్యోగ విరమణ పొందారు. మండల పరిషత్ కార్యాయంలో జరిగిన వీడ్కోలు సమావేశంలో అన్నపూర్ణను ఉద్యోగులు సన్మానించారు. ప్రత్యేకాధికారి బాలరాజు, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో రంగాచారి, ఏపీవో శారద పాల్గొన్నారు.

రాజయ్యను సన్మానిస్తున్న బొనగాని యాదగిరి గౌడ్

గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా రాజయ్యగౌడ్

కాజీపేట, సెప్టెంబర్ 30 : పట్టణానికి చెందిన నాగపూరి రాజయ్య గౌడ్‌ను తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా రాజయ్య గౌడ్ మాట్లాడుతూ.. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ తీగల భరత్ గౌడ్, కుమారస్వామి గౌడ్, జిల్లా అధ్యక్షుడు నకరకంటి మోహన్ గౌడ్, వేణుగోపాల్ గౌడ్, రమేశ్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, సెప్టెంబర్ 30 : మడికొండ సబ్‌స్టేషన్ అమ్మవారిపేట పరిధిలో మంగళవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు హనుమకొండ టౌన్ ఆపరేషన్ డీఈ జీ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. నూతన 33కేవీ లైన్ అభివృద్ధి పనుల కారణంగా సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరం

కమలాపూర్, సెప్టెంబర్ 30 : మండల కేంద్రంలోని నూతన ఆర్టీసీ బస్టాండ్‌లో పుల్ల ఫ్యామిలీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. వైద్య శిబిరానికి అడిషనల్ ఎస్పీ పుల్ల శోభన్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పుల్ల వంశస్తులు వైద్య శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. పేదల కోసం సేవా కార్యక్రమాలు చేసేందుకు ప్రజలు ముందుకు రావాలని కోరారు. శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో రిటైర్డ్ డీఎస్పీ పుల్ల సంజీవరావు పాల్గొన్నారు.

'దేశభక్తి, సమానత్వాన్ని పెంపొందించిన జాషువా'

హనుమకొండ చౌరస్తా, సెప్టెంబర్ 30 : దేశ ప్రజల మనసులో నాటుకుపోయిన కుల పీడనను తన రచనల ద్వారా నశింపజేసి వారిలో దేశభక్తిని, సమానత్వాన్ని పెంపొందించేలా జాషువా అద్భుతమైన సాహిత్యాన్ని అందించాడని ప్రముఖ సాహితీవేత్త గన్నమరాజు గిరిజా మనోహరబాబు అన్నారు. సోమవారం ఆర్ట్స్ కాలేజీలో తెలుగు విభాగాధిపతి కర్రె సదాశివుడు అధ్యక్షతన జరిగిన జాషువా సాహిత్య సమాలోచన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. గౌరవం కులానికా? కలానికా? అని ఆశ్చర్యపోయే రోజుల్లో జన్మించి కవి కావడానికి ఆరోగ్యకరమైన పరిస్థితులు లేకపోయినా సమాజంలోని రుగ్మతలను రూపుమాపడానికి ఆయన సృష్టించిన కవిత్వం ఆయనను మహాకవిగా నిలబెట్టిందన్నారు. గాంధీ, అంబేద్కర్‌ల సిద్ధాంతాలను ఆచరిస్తూ, భారతీయ సంస్కృతిని గౌరవిస్తూ కేవలం మనిషిని మనిషిగా చూడని వ్యవస్థను మాత్రమే తన కవిత్వంలో విమర్శించిన కవియోధుడు జాషువా అని అన్నారు. ప్రిన్సిపాల్ సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ పుల్లా రమేశ్, మామిడి లింగయ్య, ఆగపాటి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పారితోషకాన్ని అందజేస్తున్న హెచ్ఎం

ప్రతిభ చూపిన విద్యార్థులకు పారితోషకం

ఆత్మకూరు, సెప్టెంబర్ 30 : ఆత్మకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో 2023- 2024 సంవత్సరంలో పదో తరగతిలో అత్యధిక జీపీఏ సాధించిన ఐదుగురు విద్యార్థులకు సోమవారం ప్రధానోపాధ్యాయులు నిర్మకుమారి పారితోషకాన్ని అందజేశారు. 1992-93లో పదో తరగతి చదివిన విద్యార్థులు రూ.10వేలు అందజేశారు. ఎండీ షాబాజ్, టీ మనోజ్, బీ సాయితేజ, సీహెచ్ లాస్య, బీ భవానీకి ఒక్కొక్కరికి రూ.2వేల చొప్పున అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వేమ్‌రెడ్డి, సమత, శ్రీదేవి, సోమయ్య, రజితాదేవి, వసంత, సుజాత, శంకర్‌బాయి, ప్రసూద, పూర్వ విద్యార్థులు లక్ష్మీరాజు, మనోహర్, కృష్ణమూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భీమదేవరపల్లి: కేక్ కట్ చేస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ సుధీర్‌కుమార్

ఘనంగా మాజీ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ జన్మదిన వేడుకలు

ఎల్కతుర్తి/భీమదేవరపల్లి, సెప్టెంబర్ 30 : మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ జన్మదిన వేడుకలను ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో, భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరు తెలంగాణ అమర వీరుల స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఎల్కతుర్తి బస్టాండ్ కూడలిలో పటాకులు కాల్చి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ముల్కనూరులో జడ్పీ మాజీ చైర్మన్ మారపల్లి సుధీర్ క